ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 10-2-2026 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మహాదేవప్ప ఆత్మహత్యపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ్ చందర్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

2. మహాదేవప్ప ఆత్మహత్య ఘటనను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ ఈరోజు పార్లమెంటులో లేవనెత్తారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

3. రాష్ట్రంలో రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికలకకు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

4. రాష్ట్రంలో రేపు జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు ప్రకటించింది.

-------------------------

**RAMACHANDER RAO**

మక్తల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎరుకల మహాదేవప్ప ఆత్మహత్య చేసుకోవడం పట్ల బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ్ చందర్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నారాయణపేట జిల్లాలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల వేధింపులు,

బెదిరింపుల కారణంగానే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని రామ్ చందర్ రావు పేర్కొన్నారు.  గిరిజన సామాజిక వర్గానికి చెందిన మహాదేవప్ప, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో స్థానిక కాంగ్రెస్ నాయకులు చేసిన వేధింపులను భరించలేక ప్రాణాలు తీసుకున్నారని ఆరోపించారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

**MSV**

------------------------------

**రామ చందర్ రావు**

మక్తల్ లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మరణించిన మహదేవప్ప కుటుంబాన్ని పరామర్శించి, జరిగిన ఘటనపై పార్టీ కార్యకర్తలతో చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మహదేవప్ప ధైర్యవంతుడని, అయితే స్థానిక కాంగ్రెస్ నాయకుల ఒత్తిడి తట్టుకోలేకనే ఆయన ఆత్మహత్య చేసుకున్నారని మహదేవప్ప భార్య తెలిపినట్లు పేర్కొన్నారు. ఇలాంటి దౌర్జన్యాలను, భయపెట్టే రాజకీయాలను రామ చందర్ రావు తీవ్రంగా ఖండించారు. పోలీసులు చట్ట ప్రకారం వ్యవహరించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్టీల పట్ల పక్షపాతంతో వ్యవహరిస్తోందని, ఇది ఒక గిరిజనుడికి ఎస్టీ కుటుంబానికి జరిగిన అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ వెంటనే సంఘటన స్థలాన్ని సందర్శించి, విచారణ జరిపి తప్పుగా ఉన్న ఎఫ్ఐఆర్ ను సరి చేయాలని కోరారు. 10 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి బీజేపీ పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని రామ చందర్ రావు హామీ ఇచ్చారు.

**బైట్ రామ చందర్ రావు**

**పీటీసీ – మహబూబ్ నగర్**

--------------------------------

**KISHAN REDDY**

మహాదేవప్ప ఆత్మహత్య ఘటనపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ ఈరోజు పార్లమెంటులో మాట్లాడారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లోక్‌సభలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ విషాదకర ఘటనకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో జరుగుతున్న ఇటువంటి చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఎప్పుడూ రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ, ఈ ఘటనపై స్పందించాలని డాక్టర్ కె. లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

**MSV**

-----------------------------

**BANDI SANJAY**

ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు, పీఆర్సీ బకాయిలు, రిటైర్మెంట్ ప్రయోజనాలను వెంటనే చెల్లించాలని డిమాండే చేస్తూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. 3 లక్షల మందికి పైగా ఉద్యోగులకు, దాదాపు 4 లక్షల మంది రిటైర్డ్ ఉద్యోగులకు 5 డీఏలు బకాయి ఉన్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. 2023 జూలై నుంచి పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని అమలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం గ్రాడ్యూటీ, ఈపీఎఫ్, సెలవు భత్యాల చెల్లింపులను నిలిపివేయడంపై బండి సంజయ్ తీవ్రంగా విమర్శించారు.

**MSV**

----------------------------

**పత్తి కొనుగోలు**

ఆసిఫాబాద్ జిల్లాలోని రైతులు ఈ నెల 20వ తేదీలోగా తమ వద్ద ఉన్న పత్తిని విక్రయించాలని జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వాక్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3 లక్షల 33 వేల 739 ఎకరాలు పత్తి సాగులో ఉండగా ఒక్కో ఎకరానికి ఏడు క్వింటాళ్ల చొప్పున 23 లక్షల

క్వింటాల పత్తి రావాల్సి ఉండగా ఇప్పటివరకు 12 లక్షల క్వింటాలు మాత్రమే వచ్చిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

**బైట్ - అశ్వక్ అహ్మద్**

**పీటీసీ - ఆసిఫాబాద్**

---------------------

**HOLIDAY**

తెలంగాణలో రేపు జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు ప్రకటించింది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా కార్మిక శాఖ ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల పరిధిలోని అన్ని ఫ్యాక్టరీలు, దుకాణాలు, వాణిజ్య సంస్థలకు ఇది వర్తిస్తుంది. వేతనం కోల్పోకుండా ఉద్యోగులు ఓటు వేసేలా చూడాలని కలెక్టర్లు, కార్మిక శాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.

**MSV**

------------------------

**సదరస్ శిబిరాలు**

ఆసిఫాబాద్ జిల్లాలో ఈ నెల 16 నుండి నిర్వహించే సదరన్ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి దత్తరావు పేర్కొన్నారు. రక్తహీనత రుగ్మత, సికిల్ సెల్, తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఈనెల 16న, మూగ, చెవిటి క్యాంపు 17వ తేదీన, కంటి చూపు సదరన్ క్యాంపు ఈ నెల 18వ తేదీన, ఎముకలకు సంబంధించి సదరన్ క్యాంపు 20న, మానసిక వైకల్యం ఈ నెల 15న జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

**ఆసిఫాబాద్ - పిటిసి**

----------------------------

**పోలింగ్ ఏర్పాట్లు - యాదాద్రి భువనగిరి**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు , భువనగిరి, పోచంపల్లి, మోత్కూరు, చౌటుప్పల్, యాదగిరిగుట్ట మున్సిపాలిటీల్లో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో పోలింగ్‌కు అవసరమైన సామాగ్రి పంపిణీకి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేశారు. పోలింగ్ రోజున కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

**పీటీసీ - యాదాద్రి భువనగిరి**

------------------------------

**పోలింగ్ ఏర్పాట్లు - మహబూబ్ నగర్**

మహబూబ్ నగర్ జిల్లాలో మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ తో పాటు భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలకు జరుగుతున్న ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహబూబ్నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 59 డివిజన్లకు దేవరకద్రలో 12 వార్డులు భూత్పూర్ లో 10 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**బైట్ - కలెక్టర్ విజయేంద్ర బోయి**

**పీటీసీ – మహబూబ్ నగర్**

-------------------------------

**మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు - సిరిసిల్ల**

మున్సిపల్ ఎన్నికల్లో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ పేర్కొన్నారు.

రేపు  మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా, వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల, సిరిసిల్ల గీతానగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ గరీమ అగర్వాల్, జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఓటర్లు అందరూ పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపు ఇచ్చారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

----------------------------

**పోలింగ్ ఏర్పాట్లు - పెద్దపల్లి**

స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన భద్రతతో సిద్ధంగా ఉన్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.

**పెద్దపల్లి - పీటీసీ**

-------------------------------

**పోలింగ్ ఏర్పాట్లు - కరీంనగర్**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి, జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీలకు ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందికి ఆదేశించారు. 2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలు-2026లో భాగంగా కరీంనగర్ జిల్లాలో పోలింగ్ జరగనున్న కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా చొప్పదండి మున్సిపాలిటీకి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను చొప్పదండి ప్రభుత్వ జూనియర్

కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలిసి సందర్శించారు.

**పీటీసీ – కరీంనగర్**

---------------------------

## NAABARD

రాష్ట్రంలోని ప్రాధాన్యత రంగాలకు రుణాలను అందించే లక్ష్యంతో నాబార్డ్ హైదరాబాద్‌లో 'స్టేట్ క్రెడిట్ సెమినార్ 2026-27'ను నిర్వహించింది. ఈ సందర్భంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 'స్టేట్ ఫోకస్ పేపర్' ను విడుదల చేశారు. రాబోయే ఆర్థిక సంవత్సరానికి ప్రాధాన్యత రంగాల రుణావసరాలను 4.43 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇది గత ఏడాదితో పోలిస్తే 15 శాతం వృద్ధిని సూచిస్తోంది.

**MSM**

--------------------------------



**RAMCHANDER RAO:** BJP State President N Ramchander Rao today said he deeply shaken by a report that Erukala Mahadevappa, a BJP candidate contesting Makthal Muicipality elections committed suicide following harassment and intimidation by ruling Congress party leaders in Narayanpet district.The BJP state chief, in a statement before leaving for Makthal, said Mahadevappa , a son of the tribal community, took extreme step because he could not bear the harassment of local Congress leaders under the direction of chief minister Revanth Reddy. Mahadevappa was contesting elections from sixth ward in Makthal Municipality.MSV 9

**KISHAN REDDY:** Union minister G Kishan Reddy and Rajya Sabha member Dr K Laxman today raised the issue of suicide by Mahadevappa in the parliament. They demanded stern action against responsible persons. Kishan Reddy in a statement in Loksabha held the congress government in Telangana responsible for the circumstances leading to the tragic incident. He strongly condemned the intimidation politics occurring in the home district of chief minister Revanth Reddy. Dr K Laxman said Rahul Gandhi should react on this incident who always carry constitution book. MSV 8

**BOOK:** Controversy persists regarding former Army Chief General M.M. Naravane's book, Four Stars of Destiny, following a complaint about its unauthorized circulation on social media. Penguin Random House India clarified that no official copies have been published yet, stating that only unofficial versions are currently circulating. MSV 5

**HOLIDAY:** The Telangana government has declared a paid holiday for the tomorrow's municipal corporation and municipality elections to facilitate voting. The Labor Department issued orders applying this to all factories, shops, and commercial establishments within the election limits, under relevant state acts. The government instructed labor commissioners, factory directors, and district collectors to ensure strict compliance and smooth polling. This move ensures employees can exercise their franchise without losing wages. MSV 7

-

**MAKTHAL:** The BJP state chief who reached Makthal consoled the bereaved family and spoke with the party workers about the incident. Later speaking to media, Rao said Mahadevappa's wife stated that her husband was confident however, she revealed that her husband took his own life due to the pressure exerted by local Congress leaders. Rao strongly condemned such atrocities and politics of intimidation and warned the police that if they do not act according to the law. The Congress party is acting with bias against STs (Scheduled Tribes). This is a grave injustice to an ST family and a son of the tribal community, he said. Rao asked the District SP to immediately visit the scene, conduct an inquiry, and correct the false FIR. A post-mortem must be conducted. We demand the immediate suspension of the police officers who acted irresponsibly and registered a false case by altering the FIR. The BJP state chief announced Rs 10 lakhs financial assistance to Erukala Mahadevappa's family and assured that the party would stand by victim's family. BJP leaders and workers held a massive protest at the DGP office in Hyderabad, demanding justice for their Makthal candidate. The situation turned tense when police attempted to block the demonstrators. MSV 16

**BANDI SANJAY:** Union Minister Bandi Sanjay wrote an open letter to Telangana Chief Minister Revanth Reddy today, demanding the immediate payment of pending DAs, PRC arrears, and retirement benefits for government employees, teachers, and retirees. He highlighted that five DAs are pending for over three lakh regular and four lakh retired employees. Furthermore, Sanjay criticized the government for withholding gratuity, EPF, and leave encashment, and noted the failure to implement

the PRC due since July 2023. He condemned the government's negligent attitude toward employees, citing the delay in even obtaining the PRC report. MSV 9

**YADADRI:** Officials in Yadadri Bhuvanagiri district finalized arrangements for municipal elections today, distributing ballot boxes and materials at MPDO offices. Strict security measures are in place at polling stations in Aler, Bhuvanagiri, and other areas to ensure peaceful and free voting.PTC/YB 4



**CAMPS:** District Rural Development Officer Dattarao urged residents to utilize special camps in Asifabad district for anemia, sickle cell, and thalassemia on the 16th, hearing/speech impairment on the 17th, eye care on the 18th, orthopedic issues on the 20th, and mental disabilities on the 15th at the District Hospital.PTC/ASF 4

**PEDDAPALLI:** Ramagundam Police Commissioner Amber Kishore Jha said robust security measures have been put in place for peaceful municipal. Strict action will be taken against illegal activities like voter influence, bribery, or violence, asserted Amber Kishore. Authorities encourage citizens to vote confidently in a free and safe environment. PTC/PP 5

**MAHABUBNAGAR:** Mahabubnagar District Collector Vijayendra Bhoi announced that all arrangements are complete for peaceful elections in the Mahabubnagar Municipal Corporation, Bhutpur, and Devarakadra municipalities. After inspecting the distribution of election materials in

Mahabubnagar, the Collector confirmed polls will be held for 59 divisions in the corporation, 12 wards in Devarakadra, and 10 wards in Bhutpur. Noting that urban areas historically record lower voter turnout compared to rural areas, she urged all voters to exercise their right to vote. (BYTE) PTC/MBBN 8

**RAJANNA SIRCILLA:** Rajanna Sircilla District Collector Garima Agarwal, along with election observer Dr. Srinivas Reddy, inspected polling material distribution centers in Sircilla and Vemulawada ahead of tomorrow's municipal elections. Agarwal urged voters to participate in large numbers and instructed staff to adhere strictly to State Election Commission regulations. The election involves 39 wards in Sircilla across 117 polling stations and 28 wards in Vemulawada with 58 stations. Sircilla has 81,959 voters, while Vemulawada has 40,877. Polling staff must return all ballot boxes and documentation to reception centers after voting. Counting is scheduled for February 13 at the Cinnare Kalamandir in Sircilla and Vemulawada. Returning officers and their assistants have been appointed to oversee the process in both municipalities. PTC/RS 11



**ICC T20:** In the ICC Men's T20 World Cup, the Group D clash between New Zealand and United Arab Emirates (UAE) is underway at MA Chidambaram Stadium in Chennai. United Arab Emirates won the toss and elected to bat.In another match, Netherlands defeated Namibia by 7 wickets wickets in the Group A clash at the Arun Jaitley Stadium in Delhi,

this afternoon. Netherlands managed to chase the target of 157 runs in the 18th over with the help of Bas de Leede's unbeaten innings of 72 runs. In the third match of the day, Pakistan will face United States of America at the Sinhalese Sports Club in Colombo from 7 PM.NSD 8

**MISSING CHILDREN:** The Supreme Court today asked the Centre to ascertain whether there is a nationwide network or state-specific group behind the incidents of children going missing from different parts of the country. A bench of Justices B V Nagrathna and Ujjal Bhuyan emphasised the need to ascertain whether there is a pattern behind these incidents or if they are random ones. The Apex Court asked the Centre to collate data from all states. The top court suggested that children who have been rescued should be interviewed to ascertain who is responsible for such incidents. Additional Solicitor General Aishwarya Bhati, appearing for Centre, said that the analysis can be made only after the Union government gets complete data from the States. The bench was critical of the states that have not furnished the data, and said it may pass harsh orders in this regard if needed. NSD(URDU) 11

**NABARD:** NABARD organized the State Credit Seminar 2026-27 for Telangana today, in Hyderabad to strengthen credit flow toward priority sectors. During the event, the State Focus Paper was released, assessing a total priority sector credit potential of 4.43 lakh crore for the 2026-27 fiscal year. This estimate reflects a 15 percent increase over the previous year, with significant growth projected in MSMEs, housing, and agriculture. Chief Secretary Ramakrishna Rao highlighted the alignment between this document and Telangana Rising Vision 2047, emphasizing state's goal to reach a USD 3 trillion economy by 2047. Discussions focused on supporting tenant farmers,

enhancing agribusiness models, and addressing climate change risks. The seminar served as a collaborative platform for government officials, banks, and stakeholders to coordinate efforts in advancing sustainable rural prosperity across Telangana. MSM 12



**HEADLINES**

1. Deeply shaken by Erukala Mahadevappa suicide, says BJP State President N Ramchander Rao
2. Union minister G Kishan Reddy, MP Dr K Laxman raised Mahadevappa suicide issue in the parliament.
3. Robust security measures made for municipal elections in the state.
4. SC Directs Centre to Track Missing Children; National Data Urgently Sought.

**ORDER**

RAMCHANDER RAO – MAKTHAL – KISHAN REDDY – BANDI SANJAY -

**BREAK**

YADADRI – MAHABUBNAGAR – RAJANNA SIRCILLA - PEDDAPALLI – HOLIDAY - MISSING CHILDREN – NABARD-CAMPS – ICC T20- BOOK- OTHER ITEMS IF ANY…